

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,29 జూన్ 2025

8 పేజీలు


### కూటమి పాలనను విమర్శించే

# నైతిక హక్కు వైసీపీకు లేదు

- జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి
- హామీలు అమలు చెయ్యకే 11 సీట్లకు పరిమితం చేశారు
- ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు
- జగన్ ఇంకా సీఎం అనే భ్రమలో ఉన్నారు
- జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కారు
- విలువలతో కూడిన రాజకీయం అవసరం
- వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమిప్రభుత్వ ఏడాదిపాలన,అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో)పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతంచేస్తున్నారని ఎద్దేవాచేశారు .ఏడాది పాలనలోనే 90శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలుసైతం,సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాం.. వైసీపీ నాయకులకు కనిపించుట లేదా.. అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా

- తరువాయి 2లో..

### కౌలు రైతులకు రుణాలు అందించే విషయంలో

# ఉపేక్షిస్తే కుదరదు

**-కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో కౌలు రైతులకు రుణాల అందించే విషయంలో ఉపేక్షిస్తే కుదరదని కాకినాడ, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 6వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ, జిల్లాస్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా తొలుత 5వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు,చర్య అనంతర నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలోని అన్నిసహకారసంఘాల రికార్డులను క్షేత్ర స్థాయిలోతనిఖీలు నిర్వహించాలన్నారు. కార్యకలాపాలు నిర్వహించని, మనుగడలో లేని సొసైటీల విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలు, కోఆపరేటివ్ సొసైటీ నిబంధనల మేరకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. నిబంధనలు పాటించకుండా పని చెయ్యటంలో వైఫల్యం కలిగిన సొసైటీలను రద్దు చేసి, నగదు లావాదేవీలు,

- తరువాయి 2లో..

# పేదలపాటి వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** అపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్)అండగా నిలుస్తుందని కాకినాడసిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు క్యాంప్ కార్యాలయం నందు 7 బాధిత కుటుంబాలకు సుమారు 15 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది అపత్కాలంలో

- తరువాయి 2లో..



### ఈగిల్ కబ్లలను

# ఏర్పాటు చేయాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాలను అరికట్టేే చర్యలలో భాగంగా జూలై 15నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఈగిల్ కబ్లలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలిఅధికారులనుఆదేశించారు. శనివారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ సంయుక్తంగా జిల్లా అధికారులతో ఎన్ కార్డ్, నవోదయం, రోడ్ సేఫ్టీ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించారు. తొలుత జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో ఈయేడాది మేనెల వరకూ జిల్లాలో 368 రహదారి ప్రమాదాలు జరుగగా, 163 మంది మృతి చెందారని, 408 మంది గాయాల పాలైయ్యారని డిటిసి కె.శ్రీధర్ తెలియజేశారు. వీటిలో అత్యధికంగా 145 ప్రమాదాలు జాతీయ రహదార్లపైన, 67 ప్రమాదాలు రాష్ట్ర రహదార్లపైన సంభవించాయని ఆయన తెలిపారు. ఈసందర్భంగా మోటారు వాహనాల చట్టం-1988 క్రింద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు వారం రోజుల పాటు లక్షా ఏభై వేల వరకూ ఉచిత చికిత్స అందించేందుకు

- తరువాయి 2లో..




### కూటమి పాలనను విమర్శించే

# నైతిక హక్కు వైసీపీకు లేదు

**మొదటిపేజి తరువాయి**

ఉద్యోగ నియామకాలు, పింఛన్లు పెంపు, మహిళలకు దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం. ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం. దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తుమన్నారు. అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఆక్షేపించారు. నా ఎస్సీ.. నా బీసీ.. నా మైనారిటీలు.. అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు. ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు. ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారు.. ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు. దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు. రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు. పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి, బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ, విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ, కియా, అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు. పల్నాడు జిల్లా నల్లపాడులో జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోతే ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయారు. ఇదేనా మీ మానవత్వం.. విలువలు లేవు. ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానాలను గౌరవిస్తూ నేను కామెంట్ చెయ్యను.. కానీ విలువలు ముఖ్యం. వైసిపి పార్టీ సీను అయిపోయింది. ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపండి. ప్రజలు క్షమించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తాం. ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు, ప్రజలకు అంకితం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం.. అభివృద్ధి మా ప్రధాన అజెండా.. వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.

### ముగ్గురు అంతర జిల్లా

# దొంగల ముఠా అరెస్టు

**– రూ.65 లక్షల విలువ గల చోరీ సొత్తు స్వాధీనం**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాత్రిపూట ఇంటి చోరీలు చేస్తూ, పలు కేసులలో నిందితులుగా ఉండి, తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రూ.65 లక్షల విలువ గల చోరి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వెల్లడించారు. నేరస్తుల వద్ద నుండి 5 జిల్లాలకు చెందిన 19 చోరి కేసులలో రు.65 లక్షల విలువ గల 582 గ్రాములు బంగారు ఆభరణాలు, 12.5 కేజీల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు ముద్దయిలు తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామానికి చెందిన బొగడ శ్రీను ఏ బట్టి శ్రీను (42), అనపర్తి మండలం, కుతుకులూరు గ్రామానికి చెందిన పాశి శేఖర్ (23), తణుకు గ్రామం&మండలంకు చెందిన పోతంశెట్టి సూర్యభాస్కం రెడ్డి(24)లను పట్టుకోవడంలో మరియు చోరి సొత్తు రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరచిన కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్‌కుమార్, కరప ఎస్సై టి.సునీతా మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ. బిందు మాధవ్ అదనపు జిల్లా ఎస్పీ ఎంజెవి భాస్కర్ రావు లు ప్రత్యేకంగా అభినందించినారు.



# కౌలు రైతులకు రుణాలు అందించే విషయంలో ఉపేక్షిస్తే కుదరదు

**మొదటిపేజి తరువాయి**

అనుబంధ రికార్డులు, ఇతర కార్యకలాపాలకు చెందిన రికార్డులు సీజ్ చెయ్యాలని ఆదేశించారు.రికార్డులనిపరిశీలించితిరిగి పునరుజ్జీవనం కు అవకాశంఉన్న సొసైటీల కార్యకలాపాలు మనుగడలోనికి తీసుకొని రావడంపై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు జూలై నుండి డిసెంబర్ వరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల యొక్క వ్యవస్థ నూరుశాతం కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందని జిల్లా సహకార అధికారి ఎమ్ వి వెంకట రమణ తెలిపారు. సొసైటీ సభ్యులకు సంబంధించి 89 శాతం ఈ కేవైసీ పూర్తి చేశామని తెలియ చేశారు. మిగిలిన 11% ను కూడా ఈ– కేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో విధులు నిర్వహించే కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు సంబంధిత సీఈఓ లకు కూడా రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీ ఇతర అనుబంధ లావాదేవీలు , సొసైటీ కార్యకలాపాలపై అవగాహన పెంచే ప్రక్రియ లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందించే డిసిసిబి బ్యాంకు కౌలు రైతులకు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని, ఇందుకు సంబంధించి కారణాలు వివరించాలని కలెక్టర్ పి ప్రశాంతి ప్రశ్నించారు. పంట సాగుదారుల హక్కుల కార్డులు (సిసిఆర్సి కార్డులు) ఉన్నా, కోపరేటివ్ సొసైటీలలో సభ్యులుగా ఉన్న కౌలు రైతులకు ఖచ్చితంగా వ్యవసాయ రుణాలు ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరం డిసిసిబి బ్యాంకులకు కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే విషయంపై నిర్దుష్ట లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు కల్పించే అంశంపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ల్లాలో బహుళ ప్రయోజన సౌకర్య కేంద్రం (ఎంపిఎఫ్‌సి గోడౌన్ల) నిర్మాణాన్ని త్వరితగతను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 30 మల్టీ పర్పస్ ఎంపీఎఫ్సీ గోడౌన్ లో నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు ఎనిమిది మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 22 గోడౌన్లు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు తెలియ చేశారు. నాణ్యతతో గోడౌన్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ టీం, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్, డిసిసిబి బ్యాంకు ప్రతినిధి కలిసి ఎంపీఎఫ్సీ గోడౌన్ల నాణ్యతను తనిఖీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సహకార సంఘాల ఆధ్వర్యంలోని సాధారణ సేవా కేంద్రంలో గ్రామీణ ప్రజల వినియోగం పెరిగేలా లావాదేవీలను మెరుగుపరచాలని సూచించారు.

# పేదలపాలిటి వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**మొదటిపేజి తరువాయి**

మెరుగైనవైద్యం అందించడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నదని, గత ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిగా విస్మరించి పాలన సాగించిందని, నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, ప్రైవేట్ ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోపినపోతు సూర్యారావు, అంగాడి దుర్గారావు, వనమాడి ధర్మారావు, ఓలేటి పాండురంగ, సేరు శ్రీను, కేలంగి ప్రసాద్, గుమ్మల్ల చిన్న, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, పాలిక నాని, ఏరిపిల్లి రాము, మూగు రాజు మూగు రాజు, చోడిపిల్లి సతీష్, నీలకాయలసన్నీ,కామాడిసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈగిల్ కబ్లలను ఏర్పాటు చేయాలి

**మొదటిపేజి తరువాయి**

రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ కాష్ లెస్ ట్రీట్ మెంట్ స్కీమును జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లాకలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గతసంవత్సరం నుండి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగిన ప్రాంతాల సమాచారం ఆధారంగా రహదార్లపై బ్లాక్ స్పాట్‌ను గుర్తించాలని ఎస్పి బిందుమాధవ్ అధికారులను కోరారు. అలాగే కాకినాడ నగరంలో పెరిగిన వాహన ట్రాఫిక్ దృష్ట్యా వివిధ ప్రాంతాలలో చేపట్టవలసిన భద్రతా చర్యలు, రహదార్ల విస్తరణలో రోడ్ల మధ్య మిగిలిపోయన కరెంటు స్తంబాలను మార్జిన్ లలోకి మార్చడం, అవరోధంగా ఉన్న చెట్ల తొలగింపు, వన్ వే బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ కోన్ మరిన్ని కొనుగోలు, అంశాలపై కలక్టర్ అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేసారు. రోడ్డు ప్రమాదాలలో చిక్కుకున్నవారిని మానవతా దృక్పథంతో ఆదుకునేవారిని ప్రోత్సహిస్తూ గుడ్ సమారిటన్ ప్రోత్సాహకాలను అందిచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జరిగిన నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకూ 22 గంజాయి నేరాలు నమోదు కాగా 85 మందిని అరెస్టు చేసి 1444 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పి బిందుమాధవ్ తెలియజేశారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాల సమాచారాన్ని నిస్సంశయంగా తెలియజేసేందుకు 1972, 14405 టోల్ ఫ్రీ నెంబర్లు, 9494933233 వాట్సాప్ నెంబర్లను ప్రజలలో మరింత విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ వాడే వారందరినీ గుర్తించి డిఅడిక్షన్, రిహాబిలేషన్ కల్పించాలన్నారు. జిల్లాలోని కాలేజిలు, పాఠశాలల్లో ఇప్పటి వరకూ 217 ఈగిల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి 420అవగాహన కార్యక్రమాల నిర్వహించడం ద్వారా సుమారు 30వేలమంది విద్యార్థులను డ్రగ్స్ పట్ల జాగురూకత కల్పించామన్నారు.జిల్లాకలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఎడ్యుకేట్, అడ్వొకేట్, గార్డ్, లీడ్, ఎంపవర్ విధానాలతో యువతను మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చైతన్య పరచేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో జూలై 15వ తేదీలోగా ఈగిల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారులను ఆదేశిస్తున్నామని తెలిపారు. నాటుసారా నిర్మూలనా కార్యక్రమం నవోదయం 2.0 క్రింద జిల్లాలో 560 అవగాహనా కార్యక్రమాలు, కళాజాత కార్యక్రమాలు నిర్వహించామని, సారా తయారీకి బెల్లం విక్రయిస్తున్న 13 మంది వ్యాపారులపై బైండోవర్ కేసులు నమోదు చేసామని అసిస్టెంట్ ఎక్సైజ్ కమీషనర్ కె.జయమౌనిక తెలిపారు.సమావేశంలో జిల్లా ఈగిల్ విభాగం, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖలుడ్రగ్స్,నాటు సారాల దుష్ప్రభావలను ప్రజలకు వివరించి వాటి బారిన పడకుండా అప్రమత్తం చేసేందుకు ప్రచురించిన పోస్టర్లనుకలెక్టర్,ఎస్పిఆవిష్కరించారు.ఈ సమావేశాల లో పోలీస్, రవాణా, ఆర్అండ్‌బి, ఎక్సైజ్ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 12 మంది పేకాట రాయిళ్లు అరెస్ట్

**రూ 94 40 స్వాధీనం బిఎస్ ఐనరసింహ మూర్తి**

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** మండలంలోని వట్టిగడ్డలో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 9440 స్వాధీనం చేసుకున్నట్లు లక్ష్మీ నరసింహమూర్తి తెలిపారు. వారికి వచ్చిన సమాచారం మేలకు శుక్రవారం రాత్రి వట్టిగడ్డ గ్రామ శివారు పేకాట స్థావరం పై దాడిని నిర్వహించి 12 మంది పై కీసు నమోదు చేయడం జరిగింది అన్నారు. అలానే వారి వద్ద నుండి పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది అన్నారు. స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని అయినా హెచ్చరించారు.

# దేశ సమస్యలకు శాస్త్ర పరిశోధనలు పరిష్కారం చూపాలి




**-పరిశ్రమలు పరిశోధనపై దృష్టి సారించాలి**
**-ఆవిష్కరణలు, పరిశోధన ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం**
**-మన ఆలోచనలు భేష్.. కానీ ఉత్పత్తుల్లో వెనుకబడ్డం (ఐడియా రిచ్.. ప్రోడక్ట్ పూర్)**
**-నీతి ఆయోగ్ సభ్యుడు, ప్రఖ్యాత మిస్సైల్ శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత వి.కె.సారస్వత్**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : దేశం ఎదుర్కొంటున్న పోషకాహార లోపం,శిశు మరణాలు,మాతృమరణాలు వంటి సమస్యలకు సైన్స్ ఆధారిత పరిష్కారాలు అవసరమని, మన శాస్త్ర పరిశోధనలు ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపాలని నీతి ఆయోగ్ సభ్యుడు వీ.కే సారస్వత్ అన్నారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ సహకారంతో రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ విశ్వ విద్యాలయం నిర్వహిస్తున్న రెండు రోజుల సెమినార్ లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. "వికసిత భారత్-2047" కోసం పరిశోధనలు, నవీకరణలను ఉపయోగించటం" అనే అంశంపై ప్రసంగిస్తూ... వికసిత భారత్ అంటే కొందరి దృష్టిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందడమైతే, మరికొందరి దృష్టిలో ధనవంతులు పెరిగి అమెరికాలా మారడం అని, ఇంకొందరి దృష్టిలో పేదరికం పోవడం అని .. ఇలా భిన్న అభిప్రాయాలు ఉన్నాయని చెప్పారు. వాస్తవానికి వికసిత భారత్ అనేది అభివృద్ధి చెందిన దేశం కోసం రూపొందించిన రోడ్డు మ్యాప్ (మార్గ సూచిక) అని చెప్పారు. ఒకసారి పెరిగి, మరోసారి తగ్గే విధంగా కాక ఆర్థిక వృద్ధి సుస్థిరంగా కొనసాగే స్థితి వికసిత భారత్ లో ఉంటుందని చెప్పారు. 30 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందడం, రక్షణ, శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం, సుస్థిరతను, కార్బన్ న్యూట్రాలిటీని సాధించడం వంటి లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోది నిర్దేశించారని చెప్పారు. వీటి సాధనకై పరిశోధనలు అవసరమని, పరిశోధనల ద్వారా ఆర్థిక వ్యవస్థ ఉత్తేజిత మవుతుందని తద్వారా దేశం గ్లోబల్ లీడర్ (ప్రపంచ నాయకుడు)గా మార్పు చెందుతుందని చెప్పారు. మనం డిజిటల్ ఎకానమీపై దృష్టి సారించాలని 2030 నాటికి ఒక ట్రిలియన్ డిజిటల్ ఎకానమీ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. సెమీ కండక్టర్లు, కృత్రిమ మేధా మొదలైన అంశాలలో పరిశోధన ద్వారా స్వయం సమృద్ధి సాధించి ఆత్మ నిర్భర భారత్‌గా మారవచ్చని చెప్పారు. ఆరోగ్య రంగం సహా ఇతర అనేక అంశాలలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.మన జిడిపిలో 62% సేవల రంగం నుంచి వస్తుంటే, కేవలం 14 శాతం మాత్రమే తయారీ రంగం నుంచి వస్తోందని ఇది ఒక ప్రధాన సమస్య అని అన్నారు. తమ దేశ జిడిపిలో చైనా 2.6 శాతం, దక్షిణ కొరియా 4.9 శాతం, ఇజ్రాయిల్ 6.3 శాతం పరిశోధన రంగం (ఆర్ అండ్ డి)పై ఖర్చు చేస్తుంటే మనం మాత్రం కేవలం 0.64 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నామని చెప్పారు. 1980కి ముందు సాధారణం గా ఉన్న దక్షిణ కొరియా రెండు దశాబ్దాలలో ఎలక్ట్రానిక్స్, బయో టెక్నాలజీ రంగాలలో విశేషమైన పురోగతి సాధించిందన్నారు. ఆ దేశ పరిశ్రమలు ఇన్ హౌస్ రీసర్చ్ (పరిశోధన) పై పరిశోధనలు చేయడం వల్లే ఇదిసాధ్యమైందని చెప్పారు.మనదేశంలో మాత్రం పరిశోధనలు కేవలం ప్రభుత్వ రంగానికే పరిమితమయ్యాయని, ఈపరిస్థితి మారాలని, పరిశ్రమలు పరిశోధనలపై ఖర్చు చేయాలని సూచించారు. మంచిపరిశోధన ద్వారా ఎక్కువ పేటెంట్లు పొందవచ్చని, తద్వారా హైటెక్నాలజీ స్టార్ట్ అప్స్ ఏర్పడి ప్రపంచ పోటీలో నెగ్గుకు రావడం సాధ్యమవుతుందని అన్నారు.

విలువ జోడింపే నూతన ఆవిష్కరణ (ఇన్నోవేషన్) లక్ష్యం అన్నారు. ప్రస్తుతం విద్యార్థుల దృష్టి అంతా కంప్యూటర్ సైన్స్ పైనే ఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో రైల్వేలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు వంటి వాటికి మానవ వనరుల కొరత ఏర్పడు తుందన్నారు. 2047 నాటికి 100 గిగా వాట్ల అణు శక్తి అవసరమని, అందుకే న్యూక్లియర్ సైన్స్ చదివితే మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. నవీకరణను ఇంక్రిమెంటల్ ఇన్నోవేషన్, బ్రేక్ తూ ఇన్నోవేషన్ అని రెండు రకాలుగా చెప్పవచ్చని, ప్రస్తుతం దేశానికి రెండవది అవసరమని, దీని ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ఇన్నోవేషన్‌కి పెట్టుబడి తో పాటు మార్కెట్ కూడా అవసరమని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల 2014 లో ప్రపంచ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జిఐఐ)లో 76వ స్థానంలో ఉన్న దేశం ప్రస్తుతం 39 వ స్థానానికి చేరుకుందని చెప్పారు. ప్రస్తుతం మనది మూడవఅతిపెద్ద అంకుర వ్యవస్థని,2023లో గంటకు మూడు చొప్పున స్టార్ట్ అప్స్ నమోదయ్యాయని, ప్రస్తుతం 118 యునికార్న్ స్టార్ట్ అప్ లు ఉన్నాయని చెప్పారు.మేధావలస, టెక్నాలజీ ట్రాన్స్ఫర్ వేగంగా జరగకపోవడం, నిధుల కొరత, పరిశోధనలపై తక్కువ ఖర్చు చేయటం, స్వయం ప్రతిపత్తి లేకపోవడం వంటి సమస్యలను అధిగమించాల్సి ఉందన్నారు.

# ఎకో సెన్సిటివ్ జోన్ గ్రామసభలను నిలుపుదల చేయాలి



**- గిరిజన సంఘం చింతూరు**

**చింతూరు, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ఆదివాసులను అడవుల నుండి గెంటి వేసే అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగంగా వైడ్ లైఫ్ నేషనల్ పార్క్ ఆనుకొని ఉన్న గ్రామాలను ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ఖాళీ చేయాలని కుట్రలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సీసం సురేష్ డిమాండ్ చేశారు.శనివారం నాడు లక్కవరం గ్రామంలో గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సీసం సురేష్ మాట్లాడుతూ వైల్డ్ లైఫ్ నేషనల్ పార్క్ ఆనుకొని పది కిలోమీటర్లు పరిధిలో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు సమ్మతి తెలియజేస్తూ తీర్మానాలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో రెవెన్యూ మరియు ఫారెస్ట్ సిబ్బంది గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, ఈ సభలను ప్రతి ఒక్క ఆదివాసి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి జీవన సంస్కృతిలో భాగంగా అడవులు కొండలు గుట్టలు నదులు మధ్య సహజీవనం చేస్తూ జీవిస్తున్న ఆదివాసులపై ప్రభుత్వాలు కుట్ర పన్నాయని కార్పొరేట్ అధినేతలు అయినా అంబానీ, అదాని లకు ప్రకృతి సహజ సంపదను దోచిపెట్టేటందుకే ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలపై ఎకోజెన్ పేరుతో దుర్మార్గంగా బయటికి నెట్టాలని చూస్తున్నారని అన్నారు. తక్షణమే గ్రామ సభలను నిలుపుదల చేయాలని, ఎకోజోన్ వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేసి పంపించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 6 తారీఖున చింతూరు మండల గిరిజన సంఘం మహాసభను లక్కవరం గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు గిరిజన సంఘంరాష్ట్ర లోతా రామారావు, ఉపాధ్యకులు బొప్పన కిరణ్, జిల్లా నాయకులు పులి సంతోష్ హాజరవుతారని ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఆదివాసీ లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీపై మరియు ఏజెన్సీ ఆదివాసులకు నష్టం చేస్తున్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రాబోయే రోజుల్లో ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని ఈ మహాసభలు జయప్రదానికి మండల కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి కారం నాగేష్, నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, మడకం చిన్నయ, కలముల మల్లేష్, ధర్మల వీరభద్రం, సోడే లెనిన్, మడకం రామారావు, కలముల ముత్తయ్య, లక్ష్మయ్య, పూసం వీరయ్య. కలుముల ధారయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జడ్జిలు





**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాఢ మాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని శనివారం పలువురు న్యాయమూర్తులు, తూర్పుగోదావరి జిల్లా ఫ్యామిలీ కోర్ట్ కం 9వకోర్ట్ జిల్లా జడ్జి ఎం.మాధురి, పెద్దాపురం 7వ అదనపు అడిషనల్ జడ్జి జి.చంద్రికమౌళీ, వేర్వేరుగా అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేర్వేరుగా శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అమ్మవారి చిత్రపటం, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## మండలంలోని కిర్రబు ఆనకట్టు నిర్మించండి

**-ఏజెన్సీలో పలు సమస్యలు పరిష్కరించాలంటూ సీఎంను కోరిన ఎమ్మెల్యే శిరీష భాస్కర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని కిర్రబు కాలవు పై ఆనకట్టు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సీఎం చంద్రబాబుని కోరారు. ఈ మేరకు తాడేపల్లి లోని సీఎం చంద్రబాబు ని కలిసి ఏజెన్సీ లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఫారెస్ట్అడ్డంకుల వల్ల రోడ్లు నిర్మాణాలు నిలిచిపోయాయని, అలానే ఆన్లైన్ లో భూమి ఎక్కువగా చూపించడం వల్ల పేదలకు పెన్షన్ రావడం లేదని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని సీఎం ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష తో పాటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మరం విజయ భాస్కర్ ఉన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికై స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్



**మామిడికుదురు, మేజర్ న్యూస్** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో సర్యూట్ దేవాలయ టూరిజంను ప్రసాద్ స్కీం కింద అమలు చేసేందుకు యోచన చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామంలో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యాటకరంగ అభివృద్ధికై స్థల సేకరణ కై గుర్తించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికై కొంతమేర స్థలాన్ని కేటాయించడం జరిగిందని దానికి అనుబంధంగా మరింత విస్తరించాలనే కోణంలో స్థలసేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె మాధవి, తాహ సిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో భవాని, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి



**కాకినాడ,మేజర్‌న్యూస్** : అభినవ అంబేద్కర్, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కాకినాడ జిల్లా కాకినాడ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని బాబూజీనగర్, బాబు జగ్జీవన్ రామ్ కమిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకత్వం ఆధ్వర్యంలో 5పేటలకు సంబంధించిన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు & కాకినాడ జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, విశిష్ట అతిథులుగా డోకుబుర్ర భద్రం మాస్టర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ,సమిష్టిగా మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఉద్యమ నేపథ్యం,పద్మశ్రీ మందకృష్ణ మాదిగపోరాటాలు సాధించిన ఫలితాలు తెలియయచేస్తూ, ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనలో 30 సంవత్సరాలు అండగా ఉన్నా యావత్ సమాజం కోసం ఉద్యమాలు చేయడానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం నూతన తరాన్ని సిద్ధం చేయడానికి మరియు జూలై 07న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంను అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో అన్ని సామజికవర్గాలతో విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.వలందపేట ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మోహన్ భరత్‌మాదిగ,వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి బెనర్జీ మాదిగ, ఎమ్మెస్పీ పేట అధ్యక్షుడిగా మందపల్లి రాజేంద్ర రావు మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల రాంబాబు మాదిగ, బాబుజి నగర్ ఎమ్మార్పీఎస్ పేట అధ్యక్షులుగా దోలంపూడి రవికుమార్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్గా పలివెల దుర్గాప్రసాద్ మాదిగ, ఎమ్మెస్పీ పేట అధ్యక్షుడిగా పలివెల వెంకటరమణ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్గా మందపల్లి శ్రీనివాస్ మాదిగ, గోపాలకృష్ణ నగర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా మడికి ప్రవీణ్ కుమార్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వల రాంబాబు మాదిగ, ఎమ్మెస్పీ పేట అధ్యక్షుడిగా పలివెల సత్యనారాయణ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వల ఆనందరావు మాదిగ, ముత్త నగర్ ఎమ్మార్పీఎస్ పేట అధ్యక్షుడిగా పెద్దాడ అవినాష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పిడి బాలకృష్ణ మాదిగ, ఎమ్మెస్పీ పేట అధ్యక్షుడిగా కాపవరపు సూరిబాబు మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ చెందాడ నూకరాజు మాదిగ, లక్ష్మీ నగర్ ఎమ్మెస్పీ పేట అధ్యక్షులుగా మందవరపు అర్జున్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ యామల శివమాదిగలను ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు మిరియాల వీరబాబు మాదిగ, కొమ్ముకూరి నాగేశ్వరరావు మాదిగ, మోటుకూరి వరలక్ష్మి మాదిగ, పువ్వల సత్యనారాయణ మాదిగ, తుమ్మలపల్లి చిన్న మాదిగ, మిరియాల రాజు మాదిగ, తుమ్మలపల్లి సంతోష్ మాదిగ, నరుకుర్తి రాజు మాదిగ, నురుకుర్తి పకీర్ మాదిగ, దూలపల్లి కృష్ణ మాదిగ, దూలపల్లి రవి మాదిగ, పేకేటి సారథి మాదిగ, పల్లపాటి సూరిబాబు మాదిగ, బొడ్డపాటి ప్రసాద్ మాదిగ, మడికి భాను ప్రకాష్ మాదిగ, నేకూరి ఆనంద్ మాదిగ, మాధవరపు అర్జునుడు మాదిగ, కాపవరపు నూకరాజు మాదిగ, పువ్వల లక్ష్మణరావు మాదిగ మరియు ఐదు పేటల పెద్దలు యువతీ యువకులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ఎంపీడీవో శ్రీనివాస్ దొరను మర్యాదపూర్వక కలసిన ఆదివాసీ నాయకులు



**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండలానికి నియమితులైన సున్నం శ్రీనివాస్ దొరను శనివారం ఆదివాసి జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, చింతూరు జేఏసీ వైస్ చైర్మన్ మెడికల్ అడ్వైజర్ శీలం తమ్మయ్య, మరియు పేసా కమిటీ సభ్యులు కారం సాయిబాబు, పోడియం రామకృష్ణ తదితరులు ఎంపీడీవో గా నియమితులైన సున్నం శ్రీనివాస్ దొరని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించాలని ఆయన్ని కోరారు. గతంలో చింతూరు మండలంలో ఎంపీడీవోగా చేసి మరలా చింతూరు మండలానికి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# జూలై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయండి



**– సీఐటీయూ**

**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండలంలో ఉన్న జిసిసి హమాలీ కార్మికుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రంపచోడవరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి హమాలి కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. కార్మికులందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయాలి. దేశంలో మూడవసారి అధికారంలోకి బిజెపి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలన్నీ కూడా ప్రైవేటీకరణ ఆపాలి. విశాఖ స్టీల్ ని ప్రైవేటీకరణ ఆపాలి. విశాఖ స్టీల్ ప్లాంట్లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ఈ కూటమి ప్రభుత్వం కూడా కార్మికులఎనిమిది గంటల పని దినాన్ని పెంచుతూ రాష్ట్రంలో ఉన్న కార్మికులు 12 గంటలు 14 గంటలు వరకు పని చేయాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం చాలా దుర్మార్గం అని, ఇది కార్మికుల ప్రభుత్వం కాదు పెట్టుబడుదారులకు కోసమే పని చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకి అనుకూలంగా ఉన్న చట్టాలని కూడా రద్దు చేయాలని చూస్తుంది అని, బ్రిటిష్ కాలం నుండి పోరాటం చేసి కార్మికులు ఎన్నో చట్టాలను సాధిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మాత్రం చట్టాలన్ని రద్దు చేయడానికి చూస్తున్నది అని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులపైన రుద్దాలని చూస్తున్నది అని, కార్మికులకి కనీస వేతనం అమలు చేయడం లేదని, సమాన పనికి సమాన వేతనం. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కార్మికులకి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి. కార్మికుల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కార్మిక చట్టాలు హక్కులు కాపాడుకోవడానికి జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో దేశంలో ఉన్నటువంటి కార్మికుల లోకం మొత్తం కూడా ఆరోజుసమ్మెలో పాల్గొనాలని అన్నారు.ఈ సమావేశంలో సిఐటియు మండలకార్యదరి పొడియం లక్ష్మణ్,జిసిసి హమాలీ కార్మికులు స్వామి, చంద్రయ్య,దూలయ్య ,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 లక్షల విలువైన మొబైల్ ఫోన్ల రికవరీ

**– బాధితులకు అప్పగించిన రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం టౌన్ సర్కిల్ పరిధిలో ఇటీవల కాలంలో పలువురు పోగొట్టుకున్న ఖరీదైన మొబైల్ ఫోన్లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు రికవరీ చేశారు. రావులపాలెం పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు సుమారు రూ.3 లక్షల విలువైన ఏడు మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణారావు, కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్ ఆధ్వర్యంలో చాట్ బోర్డు ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ మొబైల్ ఫోన్లను రికవరీ చేసామని చెప్పారు. ప్రయాణాల్లో, బయటకు వచ్చినప్పుడు మొబైల్ ఫోన్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. రికవరీ చేయడంలో కృషి చేసిన పోలీసు సిబ్బంది త్రిమూర్తులు, శ్రీను, నాయడులను సిఐ అభినందించారు. తమ మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఇచ్చిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాదగయా క్షేత్రాన్ని దర్శించుకున్న టిడ్కో చైర్మన్



**పిఠాపురం, మేజర్ న్యూస్** : ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయా క్షేత్రాన్ని ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరాజరాజేశ్వరి సమేత శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి, స్వయంభూ శ్రీ దత్తాత్రేయ స్వామివారి, పదవ శక్తిపీఠం శ్రీపురుహుతికా అమ్మవార్ల దర్శనం, వేద ఆశీర్వచనం అనంతరం దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్,వారికిశేష వస్త్రాలు,స్వామివారి చిత్రపటం,ప్రసాదంఅందజేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, మురాలశెట్టి సునీల్‌కుమార్,సూరవరపు సురేష్, మార్నీడి రంగబాబు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, చెల్లుబోయిన సతీష్ పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,57,320/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.63,296/–లు, కేశఖండన ద్వారా రూ.5,000/–, తులాభారం ద్వారా రూ.150/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.24,915/– మొత్తం రూ.2,50,681/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఏక గవక్ష విధానం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన ధరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఏక గవక్ష విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టరీస్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 556 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 492 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, మిగతా 64 దరఖాస్తులు వివిధ శాఖల వద్ద పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్దిష్ట గడువు లోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 14 యూనిట్లకు సుమారుగా రూ.40 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా అన్నీ శాఖలు తమ నుండి సేవలు పొందిన లబ్దిదారులను సంప్రదించి సర్వే జరుగు సమయములో సంతృప్తికరమైన అభిప్రాయాలు తెలియజేయడంలో కృషి చేయవలసినదిగా మరియు సదరు పనిని అన్నీ శాఖాధిపతులు జులై నెల మొదటివారములోగా పూర్తిచేయవలసినదిగా జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా సర్వే గూర్చిన వివరములను ఆయా శాఖల నోడల్ అధికారులకు వివరించడం జరిగినది. ఈ సమావేశములో ఏడీ ఎస్.విజయ్ కుమార్, రవాణా శాఖా అధికారి జివి.శివ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణమూర్తి, ఎల్ డి ఎమ్ సి ఎచ్ ఎస్ వి ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక, సాంఘిక సంక్షేమ శాఖ ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది విజయ్ కుమార్, అరుణ్ సందీప్, సురేష్ కుమార్ మరియు వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇరువురికి పరామర్శ

పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యదవిల్లి సూర్యచక్రం, సంఘ నాయకులు, సభ్యులు ఆధ్వర్యంలో శనివారం పెద్దాపురం మండలంలోని తిరుపతి గ్రామానికి చెందిన కవి, గాయకులు మరియు శ్రీ కోదండరామ భజన కళాకారుల సంఘ సభ్యులు కరెడ్ల వెంకటరమణ సతీమణి పార్వతి ఇటీవల స్వర్గస్తులవడంతో, భజన కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దీనిలో భాగంగా పట్టణం లోని కవి,హార్మోని వాయిద్యకారుడు, తోలు బొమ్మలాట కళాకారుడు తోట కొండబాబు





ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను భజనకళాకారుల సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి ఓదార్చి, కొండ బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కొండబాబు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం రూ.5వేలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇనుగంటి రామకృష్ణ, సెక్రటరీ గడపా శివబాబు, జాయింట్ సెక్రెటరీ పచ్చిపాల ప్రసాదరావు, కోశాధికారిపంచాది రామకృష్ణ, గౌరవాధ్య క్షులు పోతుల వీరయ్యచౌదరి, మావిరెడ్డి నెహ్రూ,బండారుమంగబాబు,దుర్గాడ రామా రావు, మొయిళ్ళ యేసుబాబు, పాలచర్ల శివ రామకృష్ణ, తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

# జూలై 9వ తేదిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి






–ఏఐటీయూసీ నాయకులు సాకా రామకృష్ణ పిలుపు

పిఠాపురం,మేజర్‌న్యూస్ : పిఠాపురం ఏపీ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం సంస్థ రాష్ట్ర పిలుపులో భాగంగా జూలై 9వ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ,కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాన్ని ఖండిస్తు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిఠాపురం పురపాలక సంఘం యూనియన్ గౌరవ అధ్యక్షులు సాకారామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్. కనకారావు కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పర్మినెంట్ చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా, రిటైర్మెంట్ అయినా కార్మికులకుపింఛన్లు మంజూరు చేయకుండా, రోజువారి కూలిగా60సంవత్సరాలునిండిన కార్మికులను కూటమి ప్రభుత్వం ఇంటికి పంపించే తీరు దారుణమన్నారు. గవర్నమెంట్ ఉద్యోగి మాదిరిగా... సంక్షేమ పథకాలకు మినహాయించడం దారుణమని, ఇవేమి వర్తింప చేయకపోగా బోనస్‌గా 8 గంటల పనిదినాలను 10గంటలకు పెంచడం సరికాదన్నారు రైతుకి గిట్టుబాటు ధరకల్పించడంలో, ధరలు నియంత్రణలో విఫలమయ్యారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ సమ్మెకు వెళ్ళుతున్నామని, ఈసమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ప్రజలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దానాల సతీష్, బుర్రప్రసాద్, పొట్నూరి లక్ష్మణ్, ముత్యాల లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తవత్సలునికి నీరాజనం





– కిక్కిరిసిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి క్షేత్రం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రం అశేష భక్త జనంతో కిక్కిరిసింది. దీంతో పరిసరాలన్నీ గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించాయి. ఉదయం సుప్రభాత సేవ తొలి హారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు ఏకధాటిగా కొనసాగాయి. 50వేల మంది భక్తులు దర్శించుకోగా 20వేలమంది అన్నప్రసాదాలు స్వీకరించినట్లు ఒక అంచనా. ఉదయం ఒకేసారి వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో పార్కింగ్ ప్రదేశం,రోడ్డుమార్గాలు రెండు జామైపోయాయి. దీంతో భక్తులు నానా హైరానా పడ్డారు. పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులు రాకపోకల పునరుద్ధరణకు శ్రమించడంతో రాకపోకలు యధావిధిగా సాగాయి. ప్రత్యేక దర్శనాలు, కేశఖండన శాల టిక్కెట్లు తదితర వాటి ద్వారా 60 లక్షల వరకు ఆలయానికి ఆదాయం లభించింది. ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు, సూపరింటెంట్ రాంబాబు, ఎస్ఐ ఎస్.రాము పర్యవేక్షించారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీయూడబ్ల్యూజే కాకినాడ జిల్లా శాఖ

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.స్వాతి ప్రసాద్, కాకినాడ జిల్లా అధ్యక్షులు డి.అంజిబాబు, కార్యదర్శి అర్జున్ ఖండించారు. హైదరాబాద్‌లోని మహా టీవీ కార్యాలయంపై దాడి పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని వారన్నారు. మహా టీవీ ఎండి అండ్ చైర్మన్ వంశీకి, మహా టీవీ టీమ్‌కి, జర్నలిస్ట్‌లకు కాకినాడ జిల్లా శాఖ సంఘీభావం ప్రకటించారు. ఈ దాడికి నిరసనగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## కూనవరం సొసైటీ ప్రెసిడెంట్‌గా తోటకూరి వెంకటేశ్వరరావు



కూనవరం,మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం సహకార సంఘ చైర్మన్(సొసైటీ చైర్మన్) తెలుగుదేశం పార్టీ నాయకులు తోటకూరి వెంకటేశ్వరావుని తెలుగుదేశం పార్టీ సేలం సత్యంని సొసైటీ డైరెక్టర్గా నోముల సత్యనారాయణ బిజెపి పార్టీ సొసైటీ డైరెక్టర్గా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష విజయ్ భాస్కర్‌కి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి ప్రియతమ నేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ఉప ముఖ్యమంత్రి కొణిదెల్ల పవన్ కళ్యాణ్‌కి ఐటీ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్‌కి జిల్లా మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణికి కూనవరం తెలుగుదేశం పార్టీ తరపున తెలుగుదేశం పార్టీ కూనవరం మండల కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో సిటిజన్ అతిపెద్ద మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ






**– చైర్మన్ రాజు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కాకినాడ బ్రాంచ్ సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం స్థానిక సూర్య కళామందిరంలో జరిగింది. తొలుత జ్యోతి ప్రచురణలు చేసి అనంతరం సిటిజన్ సంస్థ వ్యవస్థాపకులు హనుమంతరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్.రాజు మాట్లాడుతూ సొసైటీ స్థాపించి 28 సంవత్సరాలు పూర్తి అయిందని 42 శాఖలతో ఆరు రాష్ట్రాలలో సుమారు 4, 460 కోట్ల వ్యాపారంతో దిగ్విజయంగా నడపబడుతూ దేశంలో అతిపెద్ద మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీగా నిలిచిందన్నారు . సొసైటీ సభ్యులుగా ఉన్న వారి పిల్లలు విద్యారంగంలో మంచి ర్యాంకులు సాధించిన యెడల వారందరికీ నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. త్వరలో రాయితీపై మెడికల్ డయాగ్నస్టిక్ సదుపాయాన్ని కల్పిస్తున్నామని ఆయన ప్రకటించారు 100 కోట్లు డిపాజిట్లు దాటిన సిటిజన్ బ్రాంచ్ శాఖలకు సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనను చేపట్టామన్నారు. ఆర్థికపరంగా సభ్యులకు లబ్ధి చేకూరే విధంగా అనేక నిర్ణయాలను తీసుకుంటున్నామని చెప్పారు. మరొక ముఖ్యఅతిథి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కాకినాడ బ్రాంచ్ ప్రారంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ బ్రాంచ్ లో మొత్తం 175 కోట్ల వ్యాపారం దిగ్విజయంగా సభ్యుల ఆగ్రాభిమానులతో నడుస్తోందన్నారు అలాగే మా సొసైటీ 42 శాఖలలో ఘననీయమైన అభివృద్ధి సాధిస్తూ రోజురోజుకు పటిష్టంగా మార్పులు చెందుతూ త్వరలోనే పూర్తిస్థాయి బ్యాంకుగా మారుతుంది అన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సొసైటీ డైరెక్టర్ జె సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ బ్రాంచ్ సభ్యులు 21 సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందించడం వల్లే ఇంతటి అభివృద్ధి సాధించామని ప్రకటించారు. బెస్ట్ సొసైటీగా సిటిజెన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఇందుకు సభ్యులు సహకారమే ప్రధానంగా ఆయన ప్రస్తావించారు. సిటిజెన్ అందిస్తున్న సేవలు పట్ల ప్రతి ఒక్కరూ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఎటువంటి ఫిర్యాదు లేకపోవడం గర్వకారణం అన్నారు. అందుకు బ్యాంకు సిబ్బంది యొక్క పనితనమే ప్రధాన కారణమన్నారు. జాతీయ బ్యాంకులతో సమానంగా ఖాతాదారులకు సకాలంలో సేవలుఅందిస్తూ అందరినుండి అభినందనలు స్వీకరిస్తున్నామన్నారు. కాకినాడలో ఎంతో నమ్మకమైన ఆర్థిక లావాదేవీలు నిర్వహించడానికి ఖాతాదారులు అందిస్తున్న సహకారమే అందుకు కారణమని ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సమావేశంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఎం సూర్యారావు, స్వప్న సౌధ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ ఎస్.ఎస్.నాయుడు, రాజమండ్రి బ్రాంచ్ మేనేజర్ రాజు, గోపాల కృష్ణ, రమణమూర్తి, ఫణీంద్ర, వర్మ, కౌశిక్ తో పాటు బ్యాంకు సిబ్బంది, అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# కానూరు పంచాయతీ చెరువు వేలంపాట



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామపంచాయతీ పరిధిలో గల స్మశాన చెరువు చేపల పెంపకానికి జూన్ 27వ తేదీ శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ పాటలో మూడుసంవత్సరాలుగా గతంలో సుమారు నాలుగు లక్షల అరవై వేల వరకు పాడుకోవడం జరిగింది. ఈ దఫా జరిగిన బహిరంగ వేలంలో కానూరు గ్రామంలో గల అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొనడం జరిగింది. సుమారు 8 మంది పోలీసులు ఎస్ఐ ఏఎస్ఐ మిగిలిన సిబ్బంది రావడం జరిగింది. ఈ బహిరంగ వేలంలో 13 లక్షల 5 వేల రూపాయలకు పాట పాల్గొని వెలుగంటి సత్యనారాయణ అత్యధిక పాట పాడటం జరిగినది. చాన్నాళ్ల తర్వాత ఈ చెరువుపై పంచాయతీకి అధికారం రావడం జరిగింది. ప్రస్తుతం స్మశానం అధ్వానంగా ఉన్నది స్మశాన అభివృద్ధికి గ్రామపంచాయతీ వారు పాటుపడతారని ప్రజల ఆశిస్తున్నారు.

# అలరించిన..మనస్సుకు హత్తుకున్న నృత్య ప్రదర్శనలు




**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన స్టాల్స్ ప్రదర్శన**
**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఈనాటి కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శనలు మనసును ఆకట్టుకునేలాగా ఆలోచించేలాగా మనస్సును కదిలించేలాగా ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం ఆవరణలో నిర్వహించిన నల్సా కార్యక్రమంలో భాగంగా సభా ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్సు,సాంస్కృతిక ప్రదర్శించిన శాశ్వతంగా కార్యక్రమాలను ఆహుతులతో కలిసి ఆమె తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ నీటి సమాజంలో బాలలు చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను దర్పణం పట్టేలాగా చెన్నాళ్లు ప్రదర్శనలు ఎంతో ఉదయానికి హత్తుకున్నాయన్నారు. ఈ ప్రదర్శనను చూసి పిల్లలపై జరుగుతున్న ఘటనల దృశ్యమాలిక కళ్ళను చెమర్చేలా , ఆవేదనకు గురిచేసేలా చేసిందన్నారు. న్యాయమూర్తిగా ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకునే తమ ఉద్యోగ బాధ్యతలు ఉంటాయని వాటిని కూడా అధిగమించి ఈ ప్రదర్శన ఆలోచించేలాగా చేసిందన్నారు. నల్సా చట్టాల్లో మార్పుల పై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఇటువంటి ప్రజా సన్నతో నూతన వరవడి దిశగా తాగడం ఇందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్న అన్నారు. చిన్నారులకు తన ఆశీస్సులని ఇటువంటి ప్రదర్శన చేపట్టడంలో తెరవెనుక కష్టపడుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్న అని ఆమె పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు ఐదు కోట్ల రూపాయలు మెగా చెక్కు, మెప్మా ఆధ్వర్యంలో 3కోట్ల 60లక్షల రూపాయలు చెక్కు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వినికిడి యంత్ర పరికరాలు, వీల్ చైర్, బయేలి లిపి పుస్తకాలు, స్త్రీ నిధి కింద కెమెరా కోసం లక్ష రూపాయలు, ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో అర్సెట్టి నుంచిశిక్షణ పొందిన ధ్రువపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి నరసింహులు కిషోర్ , డిఎల్ఎస్ఎ సెక్రెటరీ శ్రీలక్ష్మి డిఆర్‌డిఎ పిడి – ఎన్‌వివిఎస్ మూర్తి, జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎమ్ . మురళీకృష్ణ, ఆర్ఎంసి అతను కమిషనర్ ఆర్ వి రామలింగేశ్వర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి. శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి శనివారం రామచంద్రపురంకు చెందిన నెల్లూరి మోహన దుర్గాప్రసాద్, ఉమా వెంకట గాయత్రి దేవి దంపతులు రూ.10,116 లు; విశాఖపట్నం కు చెందిన జానకి వారి కుమార్తెలు హేమంగి, శివాంగి రూ.5,116 లు విరాళంగా సమర్పించారు. అర్చకులు దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి దాతలకు స్వామివారి చిత్రపటం అందించారు.

## కష్టంలో ఉన్న కుటుంబానికి మంత్రి సుభాష్ రూ.15 వేలు సహాయం



**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :**అనారోగ్యంతో ఇటీవల అకాల మృతి చెందిన ఒక కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామ ర్శించి, రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే రామచంద్రపురం నియోజవర్గం సుందరపల్లి గ్రామానికి చెందిన దాంశెట్టి వెంకట రాజు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో కాలం చేశారు. కష్ట కాలంలో ఉన్న ఆ కుటుంబాన్ని మంత్రి సుభాష్ శనివారం పరామర్శించి,తాను అండగా ఉన్నానంటూ భరోసా కల్పించారు. తక్షణసాయంగా రూ.15వేలు ఆర్థికసహాయంఅందించి ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు ఉన్నారు. ఆపదలో, కష్ట కాలంలో ఉన్న తమ పట్ల మంచి మనసుతో అండగా నిలబడి, ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్‌కు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత- ఎంపిటిసి పచ్చిపాల సతీష్



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని టిడిపి నాయకులు మరియు గోరింట ఎంపిటిసి సభ్యులు పచ్చిపాల సతీష్ అన్నారు. శనివారం గోరింట గ్రామంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు యర్రాబత్తుల వీరవెంకట వీర్రాజు ఆధ్వర్యంలో విద్యా కమిటి ఛైర్మన్ జువ్వల శ్రీనివాస్ అధ్యక్షతన డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాకిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పచ్చిపాల నేరీకుమారి సత్తిబాబు, ఎంపిటిసి పచ్చిపాల సతీష్‌లు పాల్గొని విద్యాకిట్లను విద్యార్ధులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పచ్చిపాల యేసుబాబు, సొసైటి మాజీ డైరెక్టర్ పచ్చిపాల దొరబాబు, రాసంశెట్టి శివాజి, పచ్చిపాల గంగాజి,ఉపాధ్యాయులుఉండవిల్లిరాజు,విద్యార్ధులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన షర్మిల






**కాకినాడ, మేజర్ న్యూస్** : ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. శనివారం రాష్ట్ర పర్యటనలో భాగంగా షర్మిల రెడ్డి కాకినాడ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన ఆమె కూటమి ప్రభుత్వంపైన, వైయస్ కాంగ్రెస్ పార్టీ పైన, కేంద్ర బిజెపిపై తీవ్రమైన స్థాయిలో ధ్వజమెత్తి నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలు అన్నీ కేవలం ప్రచార ఆర్భాటాలు మాత్రమేనని, వాస్తవంలో అవి సూపర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలకు సాయమందిస్తామన్న అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆంక్షలు, నిబంధనలు పెట్టడం అన్యాయమని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇప్పుడు ఆంధ్రులను పాలిస్తోందని తెలిపారు. పాలనా పార్టీ ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రధాని మోడీకి తొత్తుగా పనిచేస్తూ రాష్ట్ర హక్కులను కాలరాస్తున్నారని దుయ్యపట్టారు. అలాగే పోలవరం ఎత్తును తగ్గిస్తేనే నిధులిస్తామని బిజెపి ప్రభుత్వం కండిషన్ పెట్టినాసరే మాట్లాడలేని పరిస్థితిలో ఈ ప్రతిపక్ష, పాలన పార్టీ ఉన్నాయని ఆక్షేపించారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంటుంది అని షర్మిల జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్ర ప్రజలకు కావలసిన అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నా, ప్రజల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. "మహా సముద్రం లాంటి కాంగ్రెస్" లో కలవడం ఇక్కడ ఉన్న పిల్ల పార్టీలకు అనివార్యమని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ బలంగా డిమాండ్ చేస్తోందని షర్మిల తెలిపారు. ఉక్కు కోసం ఉద్యమిస్తున్న ప్రజలకు మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు నియోజకవర్గాల స్థాయిలో పర్యటనలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. పార్టీకి అంతర్గతంగా ఉన్న వర్గ పోరులను నివారించి, అందరికీ సమాన ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పాత నాయకులతో పాటు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పార్టీకి కొత్త శక్తిని అందిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కార్యకర్తలకు ధైర్యం కలిగిస్తూ, ప్రజల నమ్మకాన్ని పొందేందుకు నిరంతరంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు ఎం.ఎం.పల్లంరాజు, జిల్లా అధ్యక్షులు మాదేపల్లి చిట్టి బాబు, రాష్ట్ర కిసాన్ అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావు, మల్లిపూడి రాంబాబు, మట్టా శివ ప్రసాద్, పబ్బినీడి కృష్ణ, దాట్ల గాంధీరాజుతోబాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : హృదయ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసి ఆపన్న హస్తం అందించారు. రామచంద్రపురం నియోజవర్గం పెద తాళ్లపొలం గ్రామానికి చెందిన టేకుమూడి రాము హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ విషయాన్ని కూటమి నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శనివారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం ఖర్చులు కోసం తక్షణసాయంగా రూ.20 వేలు చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా జాగ్రత్తలు తీసుకుని, త్వరలోనే మంచి ఆరోగ్యం పొందాలని అభిలసించారు. తన కష్టాన్ని తెలుసుకుని స్వయంగా మంత్రి సుభాష్ తన ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం చేయడం పట్ల రాము, అతని కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ ఏ మొహం పెట్టుకుని వస్తున్నారు..?



**–మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్ వర్మ**

**పిఠాపురం, మేజర్ న్యూస్** : మళ్లీ ఏ మొహం పెట్టుకుని ప్రజల్లోకి వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ఎస్ఎన్ వర్మ ప్రశ్నించారు. స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి వైఫల్యాలను ప్రజలకు చెప్పాలి అని చెబుతున్న మాజీ మంత్రి బొత్స మీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు,అక్రమాలు.. దౌర్జన్యాలు.. దందాలు.. వైఫ ల్యాలు ఎన్నో మీకు తెలియవా...? అన్నారు. అడుగడుగునా ప్రజాస్వామ్యాన్ని తుంగలోకి తొక్కి, అడ్డగోలు కేసులతో, అక్రమ సంపాదనతో భారీగా నొక్కేసిన మీరా ప్రజల గురించి మాట్లాడేది అని విమర్శించారు. ఇప్పుడు ప్రజాస్వామ్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంటే, ప్రజలందరూ ఊపిరి పీల్చుకుంటున్నారని, ఐదేళ్ల అరాచకానికి స్వస్తి పలికి ప్రజలందరూ సంతోషా లతో ఉన్నారన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బొత్స చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నో రకాలుగా జగన్ ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచారని, ఏలేరు ఆధునీకీకరణకి మోక్షం లేకుండా చేశారని, పోలవరం ప్రాజెక్టును చంపేశారని, మీ మోసాల గురించి మాట్లాడాలంటే రోజులు చాలవని, నిలువెత్తు మోసాలకి జగన్ ప్రతీక అన్నారు. మళ్ళీ ఏ మొహం పెట్టుకొని మీరు జనంలోకి వస్తున్నారని ప్రశ్నిస్తున్నామన్నారు.

# పారిశుద్ధ్యం, త్రాగునీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- వైస్ ఛైర్మన్ నెక్కంటి
- ఛైర్మన్ హోదాలో కౌన్సిల్ సమావేశం నిర్వహించిన వైస్ ఛైర్మన్
- వైస్ ఛైర్మన్ నెక్కంటిని అభినందించిన పలువురు కౌన్సిలర్లు, అధికారులు





**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** : అధికారులు పారిశుద్ధ్యం, త్రాగునీరు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ తెలిపారు. శనివారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం డి.ఇ.ప్రకాశరావు ఆధ్వర్యంలో వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అనంతరం కౌన్సిల్ అజెండాలోని పలు అంశాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. దీనితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలో సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈకార్యక్రమంలో రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో అచ్యుతరాజు,మున్సిపల్ టిపిఓ చింతాఫణి కుమార్, ఏఇలు పి.వి.సుధాకర్, ఉమామహేశ్వరి,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర రామారావు, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా ఛైర్మన్ హోదాలో సభను నడిపించిన వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ను పలువురు కౌన్సిలర్లు, అధికారులు ప్రత్యేకంగా అభినందించి మాట్లాడుతూ నిగర్వి, రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవలో ముందుండే వ్యక్తి,నెక్కంటిసాయిప్రసాద్ అని కొనియాడారు.

# శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న ఎపి టిడ్కో ఛైర్మన్

**- పాల్గొన్న డిసిసిబి ఛైర్మన్ తుమ్మల**

**- పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఇఓ వడ్డి శ్రీనివాసరావు, వేదపండితులు**



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** :పెద్దాపురం మండలం, తొలితిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశృంగారవల్లభ స్వామివారిని ఎపి టిడ్కో ఛైర్మన్ వేముల పాటి అజయ్‌కుమార్ సతీ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ముఖ్య అతిధిగా పాల్గొనగా, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేదపండితులు టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ దంపతులకు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎలక్షన్ కో కన్వీనర్ కొప్పిరెడ్డి నాగబాబు, పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, పిఠాపురం మార్కెట్ కమిటి ఛైర్మన్ వాకపల్లి దేవీ స్వరూప ప్రకాష్, ఏలేరు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఊటా నానిబాబు, శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చెల్లిబోయిన సతీష్, సూరిబాబు, తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, నీటి సంఘం ఉపాధ్యక్షులు జట్ల విజయ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో కోట్లు!...గిరిజన సంక్షేమానికి తూట్లు!!





**– ఏజెన్సీ గిరిజన విద్యాలయాల్లో తిష్ట వేసిన సమస్యలు**

**– అరకొర సౌకర్యాలతో చతికలు పడుతున్న చదువులు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : గిరిజన విద్యాభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఒకవైపు ప్రభుత్వాలు చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. గిరిజన అభివృద్ధికి ప్రధాన కార్యాలయమైన రంపచోడవరం ఐటీడీఏకు కేవలం రెండు కిలోమీటర్లు దూరంలోని ఒక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల పరిస్థితి పరిశీలిస్తే ఎంత దారుణంగా ఉందో, గిరిజన విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు అందుతున్నాయో అర్థమవుతుంది. ముసురుమిల్లి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని పాఠశాల ఎస్‌ఎంసి కమిటీ చైర్మన్ చుప్పల రాజశేఖర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం సమీపంలో ఉన్న ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలో సుమారు 640 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ఈ పాఠశాలలో అనేక సమస్యలు తిష్ట వేసినా సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా 640 మంది విద్యార్థులకు కేవలం ఐదు బాత్రూంలు మాత్రమే వినియోగంలో ఉండడం విశేషం. ఈ పాఠశాలలో మొత్తం 45 బాత్రూంలు ఉండగా, వాటిలో 40 బాత్రూములు పనిచేయడం లేదు. అలాగే విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో బోరు నీటిని తాగి విషజ్వరాలు, జబ్బులు బారిన పడుతున్నారు. పాఠశాల ఆవరణలో ఆర్వో ప్లాంట్ ఉన్నా పనిచేయడంలేదు. కాగా పాఠశాల ప్రహరీ గోడ బాగా లేకపోవడంతో చుట్టూ అటవీ ప్రాంతం కావడంతో పాములు, జంతువులు వచ్చి విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ సంబంధిత స్విచ్ బోర్డులు మొత్తం శిథిలమై కరెంటు వైర్లు బయటికి వచ్చి ఉన్నాయి. దీనివల్ల పిల్లలకు కరెంట్ షాక్ తగిలి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అలాగే పాఠశాల హాస్టల్ మొత్తం రిపేర్‌లో ఉండడం వల్ల ప్రస్తుతం వర్షాకాలం కారణంగా విద్యార్థులు దోమకాటుకు గురై మలేరియా ఇతర జబ్బులు బారిన పడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా పాఠశాల ప్రధాన ద్వారం వద్ద వాచ్‌మెన్ లేకపోవడం, వంట మనుషులు సరిపడా లేరు. దీనివల్ల విద్యార్థులకు సకాలంలో ఆహారం అందించే పరిస్థితి లేదు. ఐదు ఎకరాలు విస్తీర్ణం ఉన్న ఈ పాఠశాలలో రాత్రి సమయాలలో వెలగాల్సిన లైట్లు వెలగడం లేదు. పాఠశాల ఆవరణలో సెప్టిక్ ట్యాంకులు గత సంవత్సరం నుండి నిండిపోయినా క్లీన్ చేయుటకు పాఠశాలలో నిధులు కొరత ఏర్పడింది. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరచడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పాఠశాల ఎస్‌ఎంసి కమిటీ చైర్మన్ చుప్పల రాజశేఖర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో చాలా పాఠశాలలు పరిస్థితి ఇదే ఉన్నా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

# జాతరల్లో దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం మరిడమ్మ తల్లి జాతర ఉత్సవాలు పురస్కరించుకుని యువకులు దురుసుగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పెద్దాపురం ఎస్సై వి.మౌనిక తెలిపారు.వీధి సంబరాలు జరుగుతున్న సమయంలో దురుసు ప్రవర్తన, అసభ్యపదజాలం, రెచ్చగొట్టే విధంగా ఎవరైన ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇప్పటికే మరిడమ్మ ఉత్సవాలు పురస్కరించుకుని వీధి సంబరాల నిర్వహణ కమిటీ సభ్యులకు నిబంధనలతో కూడిన ఆదేశాలు స్పష్టంగా జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఇటీవల జరిగిన జాతరలో దురుసుగా ప్రవర్తించిన వారిపై బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే చోరవతో విద్యుత్ సమస్య పరిష్కారం



**– ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్‌కి పట్టుచీర గ్రామస్తులు పాలాభిషేకం**

**ఎటపాక, మేజర్ న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పట్టుచీర గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. టీవీలు, ఫ్రిజ్లు, కూలర్లు, మిక్సీలు లో వోల్టేజ్ కారణంగా కాలిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలని లక్ష్మీపురం పంచాయతీలోని పట్టుచీర గ్రామ ప్రజలు, లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీకి తెలియజేశారు. రంపచోడవరంలో ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి ప్రజా దర్బార్ వేదిక ఏర్పాటు చేశారు. ఆ వేదికలో ఒక్క అర్జీ ఎమ్మెల్యే చేతికి ఇవ్వటం జరిగింది. ఆమె వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రత్యేక నిధుల నుంచి సుమారు నాలుగు లక్షల రూపాయలు విలువ కలిగిన ట్రాన్స్ఫారం, కరెంటు స్తంభాలు సాంక్షన్ మంజూరు చేయించడం జరిగింది. ఎన్నో ఏళ్లగా లో వోల్టేజి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు నేటితో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఒక పరిష్కారం చూపించారు. శనివారం నూతన ట్రాన్స్ఫారం ఓపెనింగ్ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్‌కి గ్రామస్తులు పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. మునుముందు ప్రజలకి ఈ కూటమి ప్రభుత్వం ఇంకా సేవలు అందించాలని తెలియజేశారు. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కనితి మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, ఐటీడీపీ ఛాంపియన్. బాచినేని శ్రీకాంత్, ఉండేటి రమేష్, మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, జనసేన మండల ఉపాధ్యక్షులు మొల సతీష్, వాసంశెట్టి రామకృష్ణ, బాదావత్ స్వామి, శ్రీను, పెళ్ళాం సత్యం, తులసి నాగమణి, కరెంట్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెప్మా ఆర్‌పిలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్యాబ్‌ల పంపిణీ



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గల మెప్మా ఆర్‌పిలకు ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)ల చేతుల మీదుగా శనివారం ఉదయం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి స్వగృహం నందు కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిలో భాగంగా పట్టణంలోని 43 మంది ఆర్‌పిలకు ట్యాబ్‌లతో పాటు డిజిటల్ లక్ష్మిలకు బయోమెట్రిక్ డివైస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణటిడిపి అధ్యక్షులు రంధిసత్యనారాయణ,టిడిపి నాయకులు తూతిక రాజు,జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, పలువురు కూటమి నాయకులు, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, సిఓలు, ఆర్.పి.లు, పాల్గొన్నారు.

# అవసరమైతే మరిన్ని బస్సు సర్వీసులు

**– ఆర్టీసీ జిల్లా రవాణా అధికారి రాఘవ కుమార్**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లికి విచ్చేసే భక్తులకు ప్రస్తుతం రావులపాలెం డిపో నుండి 22 సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్టీసీ జిల్లా రవాణా అధికారి రాఘవ కుమార్ చెప్పారు. ఆయన శనివారం వాడపల్లి బస్టాండు పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవసరమైతే మరిన్ని సర్వీసులు నడపటానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వీటితోపాటు ఇతర జిల్లాల నుండి కూడా 70 పైబడి బస్సులు తిప్పుతున్నారు అన్నారు. తదుపరి ఆత్రేయపురం బస్టాండ్ ను పరిశీలించారు. అక్కడ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా వాటర్ ట్యాంకు, సీలింగ్ ఫ్యాన్లు, రంగులు వంటి సౌకర్యాలు కల్పించడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిపో మేనేజర్ మూర్తి, రావులపాలెం స్టేషన్ మేనేజర్ గురవయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్ మృతి పట్ల మంత్రి సుభాష్ సంతాపం



**రాజోలు, మేజర్ న్యూస్** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ( ఎంపీపీ ) కేతా శ్రీనివాస్ అకాల మరణం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తీవ్ర ద్రగ్భావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. కేతా శ్రీనివాస్ అందరితో కలిసిపోయే మంచి స్వభావం ఉన్న మనిషిని, ఆయన పార్టీకి చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన భౌతిక కాయం పై తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి గౌరవించారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు కూడా పాల్గొని ఎంపీపీ మృతికి సంతాపం తెలియజేశారు.